"ఎక్కౌంటెంట్ గోపాల్ గారుండేది యిక్కడేనాండీ?" అంటూ చేతిలో తాటాకు బుట్టతో ప్రవేశించిన ఓ ముప్పైయేళ్ళ వ్యక్తి ఎదురయ్యాడు గోపాల్‌కు; బ్యాంకుకు బయలు దేరబోతుంటే.

"అవును యిక్కడే: ఏంకావాలి?" "కొంచెం చిరుకుగానే అన్నాడు గోపాల్.

"మాది వర్సాపురమండి నేను" అని ఏం బోయాడు.

"నేనూ వెదతానండి; వీళ్ళనయ్య నేనూ క్లాస్‌మేట్సుం. మేమంతా చిన్నప్పటినుంచీ కలిసి మెలిసి తిరిగాం: అందుకని నేను గుంటూరు వెడుతుంటే-యిక్కడ దిగి కాస్త యీ పచ్చడి బుట్ట యిచ్చివెళ్ళమన్నాడు. అదీ సంగతి; వస్తానమ్మా: రాధా:" అంటూ ఆ వ్యక్తి మరో మాటకు అస్కారంలేకుండానే వెళ్ళిపోయాడు.

ఎంత? వాడి బతుకెంత? దచ్చుపుచ్చు చింతకాయ పచ్చడి పంపుతాడా?" అంటూ ఆ చెంపా యీ చెంపా వాయించేశాడు

రాధ కిమ్మనకుండా సహించింది ఆ దెబ్బల్ని. గుడ్లనీరు కక్కుకుంటూ లోపలి కెళ్ళిపోయింది.

అవతల పారెయ్యి; వెధవ పచ్చడి; ఎవడి క్కావాలి? అంత గతిలేనివాడి

సోమంచి రామం

# అహమణగింపుమంతెంతయు...

**స్నానంచేసిన తర్వాత గోపాల్ ఫలహారానికి కూర్చున్నాడు ఏదో మాట్లాడాలని ప్రయత్నించబోయాడు. కాని రాధ అలాంటి అవకాశం ఇవ్వకుండానే తప్పించుకొని తిరగసాగింది. అతనికిక్కావల్సిన ఏర్పాట్లన్నీ చేస్తూనే వుంది. ఈ మౌనాన్ని భరించడం గోపాల్ కు కష్టమైపోతోంది**

చెప్దామనుకున్నాడోయేమో-యింతలో గోపాల్ భార్య రాధ గుమ్మంలో కినపడ్డంతోనే "రాధా ఇదిగో మీ అన్నయ్య యీ చింతకాయ పచ్చడి తీసికెళ్ళి మీకు యిమ్మని చెప్పి పంపాడు" అంటూ చేతిలోనున్న తాటాకు బుట్టను గోపాల్ చేతికి అందించబోయి-అంతలో రాధచేతికే యిచ్చేశాడు ఆ వ్యక్తి.

తనతో సంభాషణ ప్రారంభించి, తన భార్యతో ముగించడం గోపాల్‌కు తలకొట్టేసి నట్లనిపించింది. పైగా "రాధా" అంటూ ఏక వచన ప్రయోగంతో పలకరించాడు ఈ వ్యక్తి ఎవరై ఉంటాడో అని గోపాల్ బుర్ర పరిపరి విధాల పోతోంది అప్పుడే.

అలాగా మంచిది అన్నయ్యేమన్నా చెప్పాడా యింకా" అంది రాధ.

"మీ వదిన ఉత్తరంరాసి పెట్టిందిటబుట్టలో" అన్నాడు ఆ వ్యక్తి.

అలా సంభాషణ వాళ్ళిద్దరిమధ్యే సాగుతుంటే-మధ్యలో తన పాత్రేమిటో అర్థంకాక గోపాల్ అయిష్టంగానే బయటకు కదల

అలా వెంటనేవెళ్ళిపోవటంతో గోపాలం అహం దెబ్బతిన్నట్లయింది.

తానాశించినట్లు-ఆ కుర్రాడు (తన దృష్టిలో) యింకా కొంచెంసేపుంటే వాళ్ళిద్దరూ-అంటే రాధ-అతను ఏం మాట్లాడుకునేవారో వినాలను కున్నాడు. కాని అలాంటి అవకాశం యివ్వకుండానే ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు వెళ్ళిపోతున్న ఆ వ్యక్తికేసి ఓసారి చూసి, గడియారంకేసి ఓసారి చూసి, గేటుమూసి లోపలి కొచ్చాడు గోపాల్.

ఈలోగా డైనింగ్ టేబుల్‌మీద తాటాకు బుట్టవిప్పెట్టి విప్పుతోంది రాధ. గబగబలోని కొచ్చిన గోపాల్ రాధ జబ్బపుచ్చుకుని ఒక్క సారిలాగాడు.

"ఏమిటే?" చింతకాయ పచ్చడి పంపాడా మీ అన్న. వెధవది; దచ్చు చింతకాయపచ్చడి నేను పెట్టుకోలేననుకున్నాడా? అంత స్తోమత లేనివాడిననుకుంటున్నాడా? యాభై రాల్ తాలూకాఫీసు ఎల్‌డీసీగాడు మీ అన్నయ్య. నాకు-స్టేటు బ్యాంక్ ఎకౌంటెంట్‌ని నా స్టేటస్

నేననుకుంటున్నావా? ఏమనుకుంటున్నాడో యేమో; ఈ యింట్లో చిన్న పూచిక పుల్ల దగ్గర్నుంచీ అంతా నా స్వంత సంపాదనే; నేనేం ఎవరి దయాధర్మభిక్షల మీద ఆధారపడను. తెల్సిందా"-అంటూ మరో చిన్నసైజు ఉపన్యాసం ముగించేసి తిన్నగా బ్యాంకుకువెళ్ళిపోయాడు.

ఆ రోజు శనివారం; రాధ ప్రతి శనివారం ఉపవాసం ఉంటుంది. శనివారం పూజ ముగించుకుని భర్తకు భోజనం పెట్టిన తర్వాత ఘంట యిది. రాధ కిదేం కొత్తకాదు. కనీసం రెండ్రోజుల కొకసారైనా తన భర్త స్వయం శక్తి గురించి అలా చెప్పడం ఆమెకు తెలుసు. అందుకే అంత దుఃఖాన్ని దిగమింగుకుని మంచం మీదకు చేరింది. బుట్టలోంచి వదిన రాసిన ఉత్తరం తీసి చదవసాగింది.

"చిరంజీవి సౌ॥ రాధకు,

ఆశీస్సులు. నీవు, మీ ఆయనా కులాసాగా ఉన్నారని తలుస్తాను. [నా కులాసా యిలాంటిదని ఎలా చెప్పను వదినా నీకు?] మనయింటి

దసరాల దొడ్లో చింతచెట్టు కాయలు అందినా కొట్టుకుపోతున్నారు. మీ అన్నయ్యగారికి శ్రద్ధేమి అభిరుచి ఉన్నా నేనే దగ్గరుండి పిల్లలచేత కోయించాను. పచ్చడి పెట్టాను నీకు చింతకాయ పచ్చడంటే ప్రాణమని నాకు తెలుసు. [అవును ఆ పచ్చడే యిప్పుడు నా ప్రాణానికి తిప్పలు తెచ్చిందని నీకేం తెలుస్తుంది ?] మనూరి భాస్కర్. మీ అన్నయ్యతో చదువుకున్నాడు. అతను వెడుతుంటే అతనితో పంపించమని-మీ అన్నయ్యే చెప్పారు. పచ్చడి అందగానే తిని రుచి ఎట్లా ఉందో వెంటనే వ్రాయాలి.

ఉంటాను—
నీ వదిన



ఉత్తరం చదువుతూన్నంత సేపూ రాధ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతూనే ఉన్నాయి. తనంటే వదిన కెంత అపేక్ష! కాని ఏం లాభం?

గోపాల్ విషయమే తనకు అర్థం కావటం లేదు. మనిషి చాలా మంచివాడు. చిన్నప్పుడే తల్లి పోవటంతో తండ్రి దగ్గరే తల్లి ప్రేమను కూడా పొంది-తనతో పాటు చెల్లెలును కూడా పెంచాడు. స్వయం శక్తితో చదువుల్లో పైకి వచ్చాడు. ప్రతిపైసా, ప్రతి వస్తువు కష్టార్జితమే అయి ఉండాలనే తత్వం బాగా ఉంది! ఆ విధంగానే తన సంసారానికి కావలసినవన్నీ తానే స్వయంగా సమకూర్చుకున్నాడు. తాను కాపురానికొచ్చేసరికే యిల్లంతా కావల్సిన సామానుతో కలకలలాడుతుంది. తానేం తేకపోయినా యింట్లో దేనికీ లోటులేదు. అదంతా తన గొప్పతనమన్న ఆ ఒక్క భావంతప్ప అతనిలో యింకేం లోపం తనకు కనపడ్డంలేదు. అయినా

చేసుకున్నాక తప్పుతుందా! అని సరిపెట్టుకుపోతోంది. అలా ఆలోచిస్తూన్న రాధకు నిద్ర పట్టేసింది.

ఆ సాయంత్రం మూడున్నరకే యింటికి వచ్చేశాడు గోపాల్. ఏమీ జరగనట్టుగానే రాధ అతనికి కాఫీచేసి యిచ్చింది. కాఫీ తాగి ఏదో నవల చదువుకుంటూ కూర్చున్నాడు గోపాల్.

ఆ రాత్రికి ఫలహారం యిడ్లీ చేయాలని రాధ పప్పు రుబ్బి- యిడ్లీలు వేసే ప్రయత్నం చేయసాగింది. సాయంత్రం కాగానే పొద్దుట దేవుడికి కొట్టిన కొబ్బరికాయ కోరి పచ్చడి చేసింది వేయించిన శనగ పప్పుతో కొబ్బరి పచ్చడి యెంతో బాగుంటుందంటాడు గోపాల్. అంతేకాదు ఆ పచ్చడిలో పోపు పెట్టేటప్పుడు ఎండు మెరపకాయలు బాగా వేయించి పచ్చడి మీద గుచ్చి పెట్టాలంటాడు. నూనెలో నల్లగా వేయించిన ఎండుమిరపకాయలంటే గోపాల్‌కు మహా యిష్టం పచ్చి మిరపకాయలంటే రాధకు యిష్టం. అందుకే ఆ కొబ్బరి పచ్చడి విషయంలో యిద్దరూ ఒకే అభిప్రాయానికి వచ్చేస్తారు. అందుకని ఆ రకంగానే పచ్చడి పూర్తి చేసింది.

స్నానంచేసిన తర్వాత గోపాల్ ఫలహారానికి కూర్చున్నాడు. ఏదో మాట్లాడాలని ప్రయత్నించబోయాడు. కాని రాధ అలాంటి అవకాశం యివ్వకుండానే తప్పించుకొని తిరగసాగింది. ఆతనికావల్సిన ఏర్పాట్లన్నీ చేస్తూనే ఉంది. ఈ మౌనాన్ని భరించడం గోపాల్‌కు కష్టమయిపోతోంది. ఉదయం తానుచేసిన పనికి సిగ్గుపడసాగాడు. క్షమించమని అడుగుదామనుకున్నాడు కాని అహం అడ్డు తగిలింది. అంటీముట్టనట్లు తిరుగుతున్న రాధను ఏం చేయలేక అలాగే ఫలహారం పూర్తిచేసి వెళ్ళిపోయాడు. రాధ పనులన్నీ పూర్తిచేసికొని తన మంచంపై తానుపడుకుంది. గోపాల్ చేసేదేమిలేక పదింటి దాక చదువుకుని లైటార్పిపడుకున్నాడు.

* * *

"ఏమిటే? మీ అన్నయ్య తెచ్చాడా యీ పచ్చడి? ఏం? అంత గతిలేక పడుంటున్నామనుకుంటున్నాడా ఏం?"

"అదేం మాటండీ! మా అన్నయ్య వింటే ఏమనుకుంటాడు?

"ఏమనుకుంటాడేం? అయినాఏమనుకుంటే నాకేం? ముష్టి మూడు రూపాయలు పారేస్తే అయిదుకిలోల పంతులాంటి చింతకాయ పట్టుకొస్తాడు పాపారావు...తెలుసా? ఆ మాత్రం పలుకుబడి లేదనుకుంటున్నాడా యీ బీ. డి. ఓ కు?"

"నన్నేమన్నా అనండి కాని-మా అన్నయ్యని మాత్రం-"

"ఏమిటీ? అంతదాకా వచ్చిందీ వ్యవహారం?"

"లేకపోతే ఎందుకండీ అనవసరంగ మా అన్నయ్యని ఆడిపోసుకుంటారు?"

"ఏమన్నావ్? అంటూ చెంప ఛెళ్ళుమనిపించాడు ప్రసాద్!

"బావగారూ."

"ఓహో! తమరింకా యిక్కడే ఉన్నారన్నమాట. ఏయ్! మీ అన్నయ్య యింకా ఉన్నారని చెప్పలేం? ...." అంటూ మరో రెండు దెబ్బలేశాడు.

"ఆపండి! కొట్టకండి బావగారూ! అమ్మా లక్ష్మీ"

* * *

"ఏమిటండీ? ఏమిటా కేకలు? ఏమైంది!" అంటూ లైటేసింది రాధ.

ఉలిక్కిపడి లేచాడు గోపాల్. అలారం గడియారం నాలుగు చూపిస్తోంది. అతని ముఖం నిండా స్వేద బిందువులు చేరుకున్నాయి. గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయి. ఒళ్ళంతా చెమట్లు పట్టినట్లనిపించింది.

"ఏమిటండీ? అలా గావుకేక పెట్టారు? ఏమన్న కలొచ్చిందా? ఏమిటి."

గోపాల్‌కు ఏం చెప్పాలో అర్థకావటం లేదు.

"ఉండండి! కాసిని మంచి నీళ్ళు తాగుదురుగాని!" అంటూ లేచి గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి యిచ్చింది.

మంచినీళ్ళు తాగాక కొంచెం తేరుకున్నాడు.

ఆతన్ని పడుకోబెట్టి గుండెలపై చేత్తో రాయ సాగింది రాధ. ఒక్కసారెందుకో దుఃఖం పొంగుకొచ్చేసింది గోపాల్‌కు.

"రాధా!" అంటూ ఒక్కసారి మీదకు లాక్కొని పసిపిల్లాడిలా బావురుమన్నాడు.

అబ్బ! ఉండండి. ఏం జరిగిందసలు? కలేమన్నా వచ్చిందా?"

"అవును రాధా ఏదో పీడకల."

"అలాగా! పోన్లెండి కళ్ళు మూసికొని పడుకోండి యిక నేను యిక్కడే ఉంటాను."

"అది కాదు రాధా" లక్ష్మని.."




## లంచం

"గుమాస్తా ఉద్యోగానికి రెండు వేలు లంచం అడగడం అన్యాయం సార్!" దీనంగా అన్నాడు సుబ్బారావు.

"నేను ఆఫీసర్ ఉద్యోగానికి రెండు లక్షలిచ్చాను. తెల్సా?" అన్నాడు ఆఫీసర్.

—ఎన్. దామోదర్ (కొత్తపేట)

గాత్రం.....



"ఆ లక్ష్మిని—"

"లక్ష్మిని... లక్ష్మిని...."

"ఏమిటండీ?...లక్ష్మి కలలో కొచ్చిందా?"

"ఆ...లక్ష్మిని...లక్ష్మిని వాళ్ళాయన పట్టుకుని చావగొట్టాడు."

"అలాని కలొచ్చిందా! కలేగా అంత ఖంగారెందుకు?"

"లక్ష్మి యివాళే ఉత్తరం రాసింది."

"ఆలాగా మరి నాకు చెప్పలేదేం?"

"ఏమిటో? పొద్దున్న జరిగినదానికి సిగ్గుపడి" అంటూ లేచి వెళ్ళి ఉత్తరం తెచ్చి యిచ్చాడు.

"అన్నయ్యకు,

నమస్కారాలు. నువ్వు ఉత్తరం రాసి నెల దాటింది. ఈ మధ్య నా వంట్లో కొంచెం నలతగా ఉంటోంది. పుల్లపుల్లగా ఏమన్నా తినాలనిపిస్తుంది... వదిన్నడిగి చింతకాయ పచ్చడి" ఆగిపోయింది రాధ.

"ఏమండీ యింతమంచి ఉత్తరం నాకింతవరకు ఎందుకు చూపించలేదండీ మన లక్ష్మి నీళ్ళోసుకుందండీ" అంటూ ఆనందపడిపోయింది.

గోపాల్ చిన్నప్పటినుంచీ కంటికి రెప్పలా చూచుకుని పెంచి పెద్దచేసి పెళ్ళి చేసిన చిన్నారి చిట్టిచెల్లెలు లక్ష్మి. అందుకే లక్ష్మంటే గోపాల్‌కు పంచ ప్రాణాలు.

"అది కాదు రాధా. నేను చింతకాయ పచ్చడి తీసికెళ్ళి యిచ్చానని రాధ. నా లక్ష్మిని పట్టుకుని చావగొట్టాడు"

"అదా మీకు వచ్చిన కల. ఇవాళ జరిగింది అంతా అదో పనిగా ఆలోచించుకుంటూ పడుకున్నారు గాబోలు. అందుకని అలా కల వచ్చింది. అంతకంటే ఏంలేదు లెండి."

"ఏమో రాధా నా లక్ష్మికి"

"మరేం భయపడకండి. అంతగా కావాలంటే తెల్లారాక."

"అన్నట్లు మీ వదిన పంపిన చింతకాయ పచ్చడి పారేశావా?"

"ఎందుకు? అయినా మీ పిచ్చిగాని అది కొత్త చింతకాయ పచ్చడి యిష్టం."

"మరి అది మనింట్లో ఉందా?"

"ఓ! చిన్న జాడీ నిండా ఉంది! తెల్లరాక తీసికొని వెళ్ళి యిచ్చిరండి గాని"

"అమ్మో! నాకేమిటో భయంగా ఉంది! వెడితే యిద్దరం వెళ్ళి యిచ్చొద్దాం!"

"అలాగే లెండి! యిక హాయిగా నిద్రపోండి" అంటూ పడుకోబెట్టి దుప్పటి కప్పబోయింది. యింకా దుడుకు తగ్గని గోపాల్ అమాంతం ఆమెను దగ్గరకు లాక్కున్నాడు. అభ్యంతరం చెప్పలేక పోయింది రాధ గడియారం కేసిచూస్తూ! ఓ చేత్తో రాధను దగ్గరగా తీసికొంటూనే మరో చేత్తో లైటార్పేశాడు గోపాల్!

ఇప్పుడు అతని అహం మంచులా కరిగిపోయింది. మనసు తేలికపడింది. రాధ సాంగత్యంలో ప్రశాంతంగ పసిపిల్లాడిలా పడుకున్నాడు.

* * *

ఆ మర్నాడుదయం పక్కవాటాలో వాళ్ళబ్బాయి తెలుగుపద్యం పాడోలు చదువుకుంటున్నాడు.

"పగయడగించు టెంతయు శుభంబు"

అని గోపాల్ చెవినిపడ్డ ఆ పద్యపాదం అతనికి యిలా వినిపించసాగింది.

"అహమడగించు టెంతయు శుభంబు" అని.

